

అనతి కాలంలోనే
ప్రజల మన్ననలు చూరగొన్న
వన్ నేషన్ దినపత్రికను
చదవండి... చదివించండి....

# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 309 ఎడిటర్: కె.యువరాజ్ బుధవారం 19-8-2026 పేజీలు: 4 వెల: రూ.3/-

వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు


# బాంచన్ దొర.. ఇక వద్దు

**- కులవృత్తిని గౌరవిస్తూ.. పిల్లలను చదివించాలి - ఛత్రపతి శివాజీలాగే పాపన్నగౌడ్: సీఎం రేవంత్ - ముదిరాజ్‌లు ఆరాధించే పండుగ సాయన్న - జయంతినీ అధికారికంగా నిర్వహిస్తామని ప్రకటన - ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**



**హైదరాబాద్, ఆగస్టు 18 (వన్‌నేషన్):** ప్రజా ప్రభుత్వంలో మంచి, చెడు.. ఏమున్నా మాట్లాడుకొని ముందుకు వెళదామని, ఈ ప్రభుత్వం అందరిదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజా ప్రభుత్వం పోయి.. మళ్లీ దొరల గడీల ముందు 'బాంచన్ దొరా..' అనే పరిస్థితి రావద్దన్నారు. ఆనాడు డీఎస్, వైఎస్‌ల కాంబినేషన్‌లో వరుసగా రెండుసార్లు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినట్లే.. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్‌తో తన కాంబినేషన్‌లో 2029లోనూ రాష్ట్రంలో మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఇందుకోసం గౌడన్నలందరూ సహకరించాలని కోరారు.

మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 376వ జయంతి సందర్భంగా ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. ప్రజా పాలనలో సామాజిక న్యాయం, సమానమైన అవకాశాలు, జీవించడానికి స్వేచ్ఛ ఉందన్నారు. కేవలం జయంతి, వర్ధంతి రోజు వచ్చి పాపన్నగౌడ్ విగ్రహానికి దండ వేసి దండం పెట్టుకోకుండా.. నిత్యం స్ఫూర్తి నింపేలా తీర్చిదిద్దాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సూచించారు. పాపన్నగౌడ్ కేవలం ఒక కులం కోసమో, కుటుంబం కోసమో పని చేయలేదని, బహుజనులందరినీ కూడగట్టుకొని దండయాత్ర చేసి.. గోల్కొండ ఖిల్లా మీద జెండా ఎగరేసి బహుజనుల సామ్రాజ్యాన్ని స్థాపించిన వీరుడని కొనియాడారు.

మహారాష్ట్రలో ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని పెట్టుకోవడానికి మరాఠీలు ఎంత ప్రాధాన్యమిస్తారో.. తెలంగాణ బిడ్డలు కూడా పాపన్నగౌడ్ విగ్రహానికి అంతే ప్రాధాన్యమిస్తారని సీఎం అన్నారు. పాపన్నగౌడ్ పౌరుషం, పోరాటం, వీరత్వం, గొప్ప గాథను బ్రిటిషర్లు గ్రంథం రూపంలో ఇంగ్లండ్ లైబ్రరీలో పెట్టారని గుర్తు చేశారు. అదేవిధంగా ముదిరాజ్‌ల ఆరాధ్యమైన పండుగ సాయన్న పౌరుషం, పోరాటం కూడా పాలమూరు జిల్లాలో ప్రతి ఒక్కరికీ తెలుసునని రేవంత్ అన్నారు. అక్టోబరు 22న పండుగ సాయన్న జయంతిని కూడా ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని ప్రకటించారు. గీత కార్మికుల వృత్తిని కాపాడే బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుంటుందని, నేత కార్మికులు, గీత కార్మికులు రాష్ట్రంలో ఎంతమంది ఉన్నా.. అందరికీ పెన్షన్లు ఇవ్వాలని ఇప్పటికే ఆదేశాలిచ్చామని చెప్పారు. ఇరిగేషన్ ప్రాజెక్టు కాలువ గట్ల మీద తాటి, ఈత చెట్లను పెంచితే ఎవరితోనూ పంచాయితీలు ఉండవన్నారు. అవి పెరగడానికి మూడు నాలుగేళ్లు పట్టొచ్చేమో గానీ..

2లో

# జయహో బీసీ!

**- 16,800 మంది బీసీల రాజకీయ అవకాశాలను కాలరాసింది - బీసీ కోటాకు మేం ఆమోదం తెలపగానే - కోర్టుల్లో కేసులకు వైసీపీ సిద్ధం - ఇలా చేస్తే చరిత్రహీనులవుతారు: సీఎం**




**అమరావతి, ఆగస్టు 18 (వన్‌నేషన్):** బీసీల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని.. వారి సామాజిక, రాజకీయ అభ్యున్నతి కోసం మంత్రివర్గ సమావేశంలో మూడు కీలక నిర్ణయాలు తీసుకున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. వారికి గ్రామీణ స్థానిక సంస్థల్లో 34 శాతం, పట్టణ స్థానిక సంస్థల్లో 33.33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని.. మేయర్లు, మున్సిపల్ చైర్‌పర్సన్ పదవులకు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఆయారాం గయారాం కాకుండా స్థానిక సంస్థల్లో సుస్థిర పాలన అందించేందుకు ఇది దోహదపడుతుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 28 జిల్లా పరిషత్‌ల ఏర్పాటుకు కూడా నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. మంగళవారం అసెంబ్లీలో స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లపై చర్చ సందర్భంగా ఆయన ప్రసంగించారు. పంచాయతీ నుంచి పార్లమెంటు దాకా సామాజిక న్యాయమే అజెండాగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని స్పష్టంచేశారు.దనిబంధనలకు అనుగుణంగా అన్ని పరిమితులకూ లోబడి స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్ల పెంపుపై నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇది చరిత్రలో

4లో

# హైదరాబాద్ లో జర్మన్ డోనర్ కబాబ్ స్టోర్

**ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్**



**హైదరాబాద్, ఆగస్టు 18 (వన్‌నేషన్):** ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన ప్రీమియం క్విక్ సర్వీస్ రెస్టారెంట్ బ్రాండ్ జర్మన్ డోనర్ కబాబ్ భారత మార్కెట్‌లోకి అధికారికంగా ప్రవేశించింది. హైదరాబాద్‌లోని ఫిల్మ్ నగర్, టాలీవుడ్ లేన్, జూబ్లీహిల్స్‌లో దేశంలోనే తన తొలి ఔట్‌లెట్‌ను ప్రారంభించింది. భారత్‌లో మాస్టర్ ఫ్రాంచైజీ భాగస్వామిగా వ్యవహరిస్తున్న జీబీసీ ఇండియా ఈ విషయాన్ని ప్రకటించింది. హైదరాబాద్ కేంద్రంగా ప్రారంభమైన భారత ప్రయాణాన్ని దశలవారీగా దేశవ్యాప్తంగా విస్తరించేందుకు సంస్థ ప్రణాళికలు రూపొందించింది. దీర్ఘకాలిక వ్యూహంలో భాగంగా దేశవ్యాప్తంగా 450కి పైగా రెస్టారెంట్లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. సొంతంగా నిర్వహించే ఔట్‌లెట్లతో పాటు ఫ్రాంచైజీ విధానంలోనూ రెస్టారెంట్లను ఏర్పాటు చేయనుంది.

## డోనర్ కేటగిరీని అభివృద్ధి చేయడమే లక్ష్యం

జర్మన్ డోనర్ కబాబ్ ఇండియా ముఖ్య కార్యనిర్వహణ అధికారి విక్రాంత్ తోమర్ మాట్లాడుతూ, భారత్‌లో కేవలం రెస్టారెంట్ చైన్‌ను ఏర్పాటు చేయడం తమ లక్ష్యం కాదని, దేశంలో డోనర్ ఫుడ్ కేటగిరీని మరింత అభివృద్ధి చేయడమే ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత యువ క్విక్ సర్వీస్ రెస్టారెంట్ మార్కెట్లలో భారత్ ఒకటని ఆయన పేర్కొన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన డోనర్ అనుభవాన్ని భారతీయ వినియోగదారులకు అందించడమే తమ లక్ష్యమన్నారు.దేశవ్యాప్తంగా 450కి పైగా రెస్టారెంట్ల ఏర్పాటు లక్ష్యాన్ని సాధించేందుకు

# సర్దార్ సర్వాయి పాపన్నకు ఘన నివాళులు అర్పించిన డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి



**సంగారెడ్డి, ఆగస్టు 18 (వన్‌నేషన్):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకుని సంగారెడ్డి డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భం గా సంగారెడ్డి పట్టణం లోని కలెక్టరేట్ ఎదురుగా ఉన్న సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి ఆయనను స్మరించుకున్నారు. గౌడ సంఘం నాయకులు నిర్మలా జగ్గారెడ్డి ని శాలువా తో సత్కరించారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ధైర్యసాహసాలకు, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటానికి చరిత్రలో ప్రత్యేక స్థానం ఉందన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు పాపన్న గౌడ్ అని కొనియాడారు. సమాజంలో సమానత్వం, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన మార్గం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన జీవిత చరిత్రను, పోరాట స్ఫూర్తిని యువతకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్ , మున్సిప ల్ చైర్మెన్ కూన వనితా సంతోష్, టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్, కూన సంతోష్ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘన నివాళులు అర్పించారు.


మన ఆలోచన సాధన సమితి
బి.సీ ల చైతన్యమే.... (MASSS)

ఆహ్వానం

ప్రియ మిత్రులకు నమస్తే !

మన ఆలోచన సాధన సమితి గత సంవత్సరనర కాలంగా తెలంగాణలో మహనీయుల జయంతి, వర్ధంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నాము. బహుజన ఉద్యమం కోసం, సమాజ హితం కోసం, ధర్మ జాగరణ కోసం, సామాజిక న్యాయం కోసం, అణగారిన ప్రజల కోసం, దేశం కోసం త్యాగాలు చేసిన అనేక మంది మహనీయులు మన తెలంగాణ లో ఉన్నారు.

వారి జీవిత చరిత్రలను అధ్యయనం చేసి వారి యొక్క త్యాగాలను, యువతరానికి ముఖ్యంగ ఈ నాటి సమాజానికీ తేలియజేసి నిద్రాణమై ఉన్న అణగారిన ప్రజలను చైతన్యం చేయడానికి మేము మన ఆలోచన సాధన సమితి ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. అందులో బాగంగా మతోన్మాదా ముషకర ములకుల సింహస్వప్నం -తెలంగాణ టైగర్ - అణగారిన ప్రజల ఆశాజ్యోతి



టైగర్ ఆలే నరేంద్ర గారి
80 వ జయంతి ఉత్సవం

తేది : 20 - ఆగష్టు - 2026
సమయం : 2-00 గం.ల నుండి

స్థలం
సుందరయ్య విజ్ఞాన కేంద్రం, బాగ్‌లింగం పల్లి, హైద్రాబాద్.

కావున వారి శ్రేయోభిలాషులు, అభిమానులు, వారితో మమేకమై పని చేసిన వారు మరియు బీ.సీ కుల భాంధవులు పాల్గొని తప్పక ఈ కార్యక్రమంలో పాల్గొని జయంతి ఉత్సవ కార్యక్రామాన్ని విజయవంతం చేయగలరని........



ఇట్లు
మీ కటకం నర్సింగ్ రావు
వ్యవస్థాపక అధ్యక్షులు

# కాడి వదిలేసిన జగన్ ....!!

" ఆడలేక మద్దెల ఓడు" అన్నట్టుగా ఉంది మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి వైఖరి. ప్రతిపక్ష హోదా కావాలంటూ గొంతెమ్మ కోరికలతో శాసనసభ సమా వేశాలకు దుమ్మా కొట్టి భారతరాజ్యాంగ విలువలను తుంగలోకి తొక్కుతున్నారు. చిన్న పిల్ల వాడి మాదిరిగా ప్రవర్తిస్తున్న జగన్ రాజకీయ అవగాహనా రాహిత్యం ఏమిటో తేటతెల్లమవుతోంది. ప్రజా సమస్యలను సభలో లేవనెత్తితమ పక్షాన నిలబడమని ప్రజలు అసెంబ్లీకి పంపిస్తే"కాడి వదిలేసి పోయినట్టుగా" బాధ్యతలను వదిలిపెట్టి జగన్ పారిపోవడన్ని ప్రజలు ఆక్షేపిస్తున్నారు. అయినా ఆయనలో మార్పు అనేదే కనిపించకపోవడమే ఎనిమిదో వింతగా చెప్పాలి.

జగన్మోహన్ రెడ్డికి రాజకీయ ప్రత్యర్థులు, వ్యక్తిగత శత్రువులు వేర్వేరు కాదు. తన రాజకీయ ప్రత్యర్థుల్ని ఆయన వ్యక్తిగత శత్రువులుగానే చూస్తారు. గత ఐదేళ్ల కాలంలో టీడీపీ నేతలు పడిన ఇబ్బందులు.. అసెంబ్లీలో వారు ఎదుర్కొన్న అవమానాలు మరే సభలోనూ విపక్ష సభ్యులు ఎదుర్కొని ఉండరు. చివరికి చంద్రబాబునాయుడు కంటతడి పెట్టుకోవాల్సి వచ్చింది. ఇలాంటి సమయంలో ఆయనకు ప్రజలు ఇవ్వని ప్రతిపక్ష నేత హోదా ను కల్పిస్తే.. అంత కంటే తప్పిదం ఉండదని ప్రజలు అనుకుంటున్నారు. నిబంధనల ప్రకారం ఆయన వైసీపీ ఫ్లోర్ లీడర్ గా ఉంటారు. పార్టీ బలం ప్రకారం మాట్లాడే అవకాశం వస్తుంది. కానీ ప్రతిపక్ష నేత హోదా మాత్రం రాదు. కోర్టులకు వెళ్లినా రాదు.. ఇదంతా తెలిసి జగన్ చేస్తున్న పోరాటం వృధానే.

## ప్రతిపక్ష హోదా కోసంజగన్ మంకుపట్టు ..

గడచిన ఏడాదిన్నర కాలంగా ఏపీ రాజకీయాల్లో ఏం జరుగుతుందో అందరికీ తెలుసు. 2024 శాసనసభ ఎన్నికల్లో చిత్తుగా ఓడిపోయిన అప్పటి అధికార పార్టీ వైసీపీ కనీసం ప్రతిపక్ష హోదా దక్కించుకోలేకపోయింది. మొత్తం 175 స్థానాలున్న ఆంధ్రప్రదేశ్ శాసనసభలో వైఎస్సార్సీపీకి 11సీట్లు వచ్చాయి. ప్రతిపక్ష హోదా రావాలంటే.. కనీసం 18 స్థానాలు గెలుచుకోవాలి. ఇక్కడ ప్రతిపక్ష హోదా ఏంటన్న దానికి ఎవరికి వారే తమకు నచ్చిన భాష్యం చెబుతున్నారు. సరే కారణం ఏదైనా కానీ.. తమకు ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సిందేనని వైఎస్సార్సీపీ అధ్యక్షుడు జగన్‌మోహనరెడ్డి డిమాండ్ చేయడం మాత్రమే కాదు.. అది ఇస్తేనే అసెంబ్లీకి వస్తాను అని ఆయన మొండిపట్టపట్టడాన్ని ప్రజలు ఛీదరించుకుంటున్నారు.. ఎన్నికలు జరిగిన తర్వాత ఇప్పటి వరకు జరిగినా.సమావేశాలకు వైసీపీ ఎమ్మెల్యేలు హాజరు కాలేదు.

## పాపం వైసీపీ ఎమ్మెల్యేలు ...

జగన్ మోహనరెడ్డి తన రాజకీయం కోసం కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలను.. ప్రజా సమస్యలను ప్రస్తావించాల్సిన ప్రతినిధులను చట్టసభలకు వెళ్లనీయకుండా చేస్తున్నారని విమర్శ ఉంది. ముఖ్యమంత్రి స్థాయిలో పనిచేసిన వ్యక్తి అసెంబ్లీకి రాకపోవడమే తప్పైతే.. దానిని సమర్థించుకోవడమే కాకుండా.. మిగిలిన ఎమ్మెల్యేలను కూడా రానివ్వకపోవడం ఎంత వరకూ సమంజసమన్న ప్రశ్న వస్తోంది. చాలామంది రాజకీయ నాయకులు, విశ్లేషకులు, సీనియర్ జర్నలిస్టులు ఈ నిర్ణయాన్ని తప్పు పట్టారు. అసలు జగన్ వెళ్లకపోవడమే తప్పైతే... మిగిలిన వాళ్లని కూడా నియంత్రించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. కానీ జగన్‌మోహనరెడ్డి దగ్గర ప్రశ్నలకు స్కోప్ తక్కువ. ఆయన చెప్పింది చేయడం మాత్రమే ఉంటుంది. సెంబ్లీలోఅడుగుపెట్టకూడదన్న వైసీపీ అధ్యక్షుడు జగన్ నిర్ణయం ఆ పార్టీ ఎమ్మెల్యేలను ఇబ్బంది పెడుతోందా..? ఎవరి మాటా వినని సీతయ్య జగన్ వల్ల వాళ్లు తమ ప్రజలకు ప్రాతినిధ్యం వహించలేకపోతున్నారా.? అనే సందేహాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా జగన్ నిర్ణయం ఎమ్మెల్యేలను అసెంబ్లీకి దూరంచేసింది.శాసనసభకు ఎన్నికవ్వడం ఎవరికైనా రాజకీయ పయనంలో ఓ కీలక మలుపు.. శాసనసభలో అడుగుపెట్టడం.. ఓ అనుభూతి.. అరుదైన అవకాశం..! అసెంబ్లీలో గొంతెత్తడం.. తనను ఎన్నుకున్న ప్రజల గొంతుకలకు ప్రాణం ఇవ్వడం.. కానీ.. ఇక్కడ సభకు ఎన్నికైన సభ్యులు అసెంబ్లీలో అడుగుపెట్టడం లేదు. అధ్యక్షా... అంటూ తమ ప్రజల గోడును వినిపించడం లేదు. ఇది వారికై వారు తీసుకున్న నిర్ణయమా.. లేక రాజకీయ క్రీడలో పావులుగా మారిన వైనమా..?

ఎవరైనా యుద్ధంలోనో.. పందెంలోనో గెలిచి తాము అనుకున్నది సాధించుకోవాలి. కానీ ఆయన మాత్రం నేను పార్టిసిపేట్ చేశా.. కాబట్టి నాకు ఏదో ఒకటి ఇవ్వాలి అనడాన్ని చూస్తే పిల్లవాడు చాక్లెట్ కోసం మారాం చేసినట్టుగా ఉంది. అంతేకాని పరిణతి చెందిన రాజకీయనాయకత్వ లక్షణాలు ఉండి ఉంటే జగన్ ప్రతిపక్ష హోదా కోసం సభకు ఇంతా రాద్ధాంతం చేసే వారు కాదనేది ప్రజల భావన.అంతెందుకు ఇదే పరిస్థితి తెలుగుదేశానికి వచ్చి ఉంటే జగన్ మోహనరెడ్డి ఏం చేసి ఉండేవారు అన్నది ప్రతి ఒక్కరికీ తెలుసు. నూటికి నూరుశాతం ఆయన ప్రతిపక్ష హోదా ఇవ్వడానికి ఒప్పుకోరు అన్నది రాజకీయాలపై కనీస అవగాహన ఉన్నవారెవరికైనా అవగతమయ్యే విషయం. దీనికి రుజువు కావాలంటే.. జగన్ మోహనరెడ్డే ఇచ్చారు చూసుకోండి. అసెంబ్లీ సాక్షిగా ఆయన ఏం మాట్లాడారో వింటే.. ప్రతిపక్ష హోదా విషయంలో ఆయన వైఖరి ఏంటన్నది అర్థం అవుతుంది.

మరి అప్పుడు .. "నాలుగు సీట్లు తక్కువొస్తే.. నీకు ప్రతిపక్ష హోదా కూడా పోయేది బాబూ..."చంద్రబాబు ను గేలిచేసిన జగన్ .. ఇప్పుడు వాళ్లు గెలిస్తే.. ఎందుకు ఇంతలా గింజుకుంటున్నారు. అసలు ప్రతిపక్ష హోదా లేకపోతే ఏంటి.. ఎమ్మెల్యేగా ఆయన ప్రధాన కర్తవ్యం.. అసెంబ్లీకి హాజరు కావడం కదా.. శాసనసభ్యుడు అంటే ఏంటి.. శాసనసభకు ప్రాతినిధ్యం వహించేవాడు అని కదా.. మరి ఆ సభకు ప్రతినిధి.. సభకు హాజరుకావాలన్నది ప్రాథమిక విషయం కదా.. అది ఎంత బేసిక్ .. ప్రిన్సిపల్ అయినా.. జగన్ మోహనరెడ్డి అంతే.. తాను పట్టుకున్న కుందేలుకు మూడే కాళ్లు అంటారు. ఆయన పక్కనున్నోళ్లు కూడా అవును అని చెప్పాల్సిందే... వాళ్లకు నో చాయిస్.

చంద్రబాబు కుటుంబాన్ని దూషించారు కాబట్టిఆయనచర్యను సమర్థించుకోవడానికి.. ఆయనకు మోటివ్ కనిపించింది.కానీజగన్ చెప్పేదాంతో ఎవ్వరూ ఏకీభవించలేకపోతున్నారు. ప్రతిపక్ష నాయకుడు కాకపోయినా జగన్ మోహనరెడ్డి.. ఓ పార్టీకి లెజిస్లేచర్ పార్టీ నాయకుడు.. ఆయనకు పార్టీ శాసనసభా నాయకుడిగా కచ్చితంగా సమయం వస్తుంది. అప్పట్లో లోక్‌సత్తా తరఫున గెలిచిన ఏకైక ఎమ్మెల్యే జయప్రకాశ్ నారాయణకు కూడా సమయం ఇచ్చారు. ఇప్పటికీ తెలంగాణ అసెంబ్లీలోఏకైక కమ్యూనిస్టు ఎమ్మెల్యే కుసమయం వస్తున్న విషయాన్ని ఒక మాజీ ముఖ్యమంత్రి గుర్తించకుండా గొంతెమ్మ కోరికలు కోరడం విడ్డూరంగా ఉంది. కూటమి ప్రభుత్వ పాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తున్న సంగతి జగమెరిగిన సత్యం. తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం ముందుండడంతో ప్రతిపక్షాలకు ఏ పని లేకుండా పోయిందనే చెప్పాలి. ఒక వేళ సభకు హాజరైతే సమస్యలు అనేవే లేనప్పుడు ప్రస్తావించడానికి ఏమి ఉంటుందనే భావనతో ప్రతిపక్ష హోదా ను అడ్డు పెట్టుకుని సభకు గైర్హజరవుతున్నారనే అభిప్రాయం ప్రజల్లో స్పష్టంగా వినిపిస్తోంది. అందుకే సభకు రాకుండా ముఖం చాటేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. జగన్‌కు చంద్రబాబును ఎదిరించాలనో.. లేక తనను ఓడించి అధికారానికి దూరంచేశారనేఈర్ష్య,మొండి పట్టుదలో ఏదో ఒక కారణం ఉండి ఉండవచ్చు. కానీ.. ఆ పార్టీ ఎమ్మెల్యేలు ఏం చేశారు. వాళ్లని ఎందుకిలా ఇబ్బంది పెడుతున్నారు. వాళ్లలో నలుగురు మొట్టమొదటి సారిగా అసెంబ్లీలో అడుగుపెట్టారు.. తమ సీట్లో కూర్చుని కనీసం ఒక్కసారైనా అధ్యక్షా.. అని అనాలని వాళ్లకు ఉండదా.. వాళ్లు గొంత నొక్కడం ఏమాత్రం సమజసం..?



వాసంశెట్టి సుభాష్ ,
కార్మికశాఖమంత్రి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# ప్రెస్ క్లబ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ సదస్సుకు గవర్నరుకు ఆహ్వానం

**హైదరాబాద్, ఆగస్టు 18 (వన్‌నేషన్):** హైదరాబాదులో రెండు రోజులు పాటు జరిగే ప్రెస్ క్లబ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ సదస్సు ను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ప్రారంభిస్తారు.



మంగళవారం నాడు లోక్ భవన్లో గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల గారిని ప్రెస్ క్లబ్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి రమేష్ వరికుప్పల నేతృత్వంలో ప్రతినిధి బృందం కలిసింది. జాతీయ స్థాయిలో జరిగే ఈ కాంక్లేవ్ ప్రారంభ ఆహ్వాన విందుకు హాజరవుతానని గవర్నర్ తన అంగీకారం తెలిపారు.

జాతీయస్థాయిలో మీడియా పోకడలు ఎదుర్కొంటున్న సవాళ్లు, జర్నలిస్టుల పనితీరుపై గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల సందేశం ఇస్తారు. ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ఏ. రాజేష్, జాయింట్ సెక్రటరీలు చిలుకూరి హరిప్రసాద్, వర్రెల్లి బాపూరావు, కోశాధికారి రమేష్ వైట్ల, కార్యవర్గ సభ్యులు ఎస్ .శ్రీనివాస్ రెడ్డి తదితరులు గవర్నర్ గారిని కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు. ఇదే సందర్భంగా గవర్నర్కు హైదరాబాద్ ప్రెస్ క్లబ్ డైరీని పాలక మండలి అందజేసింది. గవర్నర్కు పూల మొక్కను అందజేసి సత్కరించారు. ఈనెల 21 తేదీన తాజ్ కృష్ణ హోటల్లో జరిగే ఈ సదస్సు ప్రారంభ ఆహ్వాన విందు కార్యక్రమానికి గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ముఖ్య అతిథిగా విచ్చేస్తారు. దేశం నలుమూలల నుంచి సీనియర్ జర్నలిస్టులు ప్రెస్ క్లబ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రెండు రోజుల సదస్సుకు హాజరవుతారు.

# బాంచన్ దొర.. ఇక వద్దు

(1వ పేజీ తరువాయి)

వంద ఏళ్లు ఆ వృత్తిని కాపాడటానికి పనికొస్తాయని అన్నారు.

కేసీఆర్ ముఖ్యమంత్రి అయితే ఫ్యామిలీ జస్టిస్, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సోషల్ జస్టిస్ జరుగుతుందని సీఎం రేవంత్ అన్నారు. రాష్ట్ర నలుమూలలా 7లక్షల ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని, పదేళ్లలో కేసీఆర్ అనుకుంటే పేదలకు 20 లక్షల ఇళ్లు వచ్చేవని తెలిపారు. కానీ, వారికి ఏ రోజూ పేదోడి ఇంటిమీద ధ్యాస లేదని, పేదోడి బతుకును బాగు చేయాలనే ఆలోచన లేదని, ఆయన ఉండడానికి మాత్రం పది ఎకరాల్లో గడీ కట్టుకున్నారని విమర్శించారు. "ప్రగతి భవన్‌కు గద్దరన్న పోతే గేటు బయట కూర్చోబెట్టిండు. అందెశ్రీ పాటను పదేళ్లు బంద్ చేసిండు. మేం వచ్చాక 'జయ జయహే తెలంగాణ' పాటకు విముక్తి కలిగించాం. గద్దర్ అవార్డుల ద్వారా ఆయన పేరును శాశ్వతంగా చరిత్ర పుటల్లోకి ఎక్కించాం. మాదిగ ఉపకులాల వర్గీకరణ, బీసీల కులగణన దేశంలోనే మొట్టమొదటిగా చేశాం. కొన్ని మీరు అనుకున్నంత వేగంగా జరగకపోవచ్చు. ఎందుకంటే రూ.8.11 లక్షల కోట్ల అప్పుంది. ఈ అప్పే మా ప్రాణానికి పెద్ద ముప్పు అయింది. ఏడాది తిరిగితే రూ.75 వేల కోట్ల అసలు, మిత్తి కట్టాల్సి వస్తోంది. కేసీఆర్ చేసిన అప్పులకు, తప్పులకు ఆ పైన వచ్చిందే మనది. దాంతోనే పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం" అని సీఎం రేవంత్ వివరించారు.

# హైదరాబాద్ లో జర్మన్ డోనర్ కబాబ్ స్టోర్

(1వ పేజీ తరువాయి)

అంతర్జాతీయ ప్రమాణాలు, తాజా పదార్థాలు, నాణ్యమైన ఉత్పత్తులతో పాటు భారతీయ యువత అభిరుచులకు అనుగుణమైన ప్రత్యేక అనుభవాన్ని అందించనున్నట్లు తెలిపారు.

## హైదరాబాద్ నుంచి విస్తరణకు తొలి అడుగు

జీబీసీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ గిన్నీ సాహ్నీ మాట్లాడుతూ, జర్మన్ డోనర్ కబాబ్‌తో గత దశాబ్ద కాలంగా కొనసాగుతున్న భాగస్వామ్యం తమకు బ్రాండ్ ప్రమాణాలు, నిర్వహణ విధానాలు, నాణ్యతా ప్రమాణాలపై లోతైన అవగాహన కల్పించిందని తెలిపారు. భారత్‌లో జర్మన్ డోనర్ కబాబ్‌ను ప్రారంభించడం తమ భాగస్వామ్యంలో సహజమైన తదుపరి అడుగని పేర్కొన్నారు. తాజాదనం, రుచి, నాణ్యతతో కూడిన అంతర్జాతీయ స్థాయి డైనింగ్ అనుభవాన్ని భారతీయ వినియోగదారులకు అందించడమే లక్ష్యమన్నారు. హైదరాబాద్‌లో తొలి ఔట్‌లెట్ ప్రారంభించిన అనంతరం మొహాలి, చండీగఢ్‌తో పాటు ఇతర టియర్-1, టియర్-2 నగరాల్లో కార్యకలాపాలను విస్తరించనుంది. కంపెనీ సొంతంగా నిర్వహించే ఔట్‌లెట్లతో పాటు ఫ్రాంచైజీ విధానంలోనూ రెస్టారెంట్లను ఏర్పాటు చేయనుంది.

## ప్రపంచవ్యాప్తంగా జర్మన్ డోనర్ కబాబ్‌కు గుర్తింపు

బెర్లిన్‌లో స్థాపించబడిన జర్మన్ డోనర్ కబాబ్ ప్రస్తుతం యునైటెడ్ కింగ్‌డమ్‌లో ప్రధాన కార్యాలయాన్ని కలిగి ఉంది. యునైటెడ్ కింగ్‌డమ్, అమెరికా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, సౌదీ అరేబియా, కెనడా, స్వీడన్, ఐర్లాండ్ తదితర దేశాల్లో ఈ బ్రాండ్ రెస్టారెంట్లు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. సాంప్రదాయ డోనర్ కబాబ్‌కు ఆధునిక రూపాన్ని అందించడం జర్మన్ డోనర్ కబాబ్ ప్రత్యేకత. ఫ్లేమ్-గ్రిల్డ్ డోనర్, తాజా పదార్థాలు, ప్రత్యేక సాస్‌లు, టోస్ట్ చేసిన వాఫిల్ బ్రెడ్‌తో వినియోగదారులకు ప్రత్యేకమైన ఆహార అనుభవాన్ని అందిస్తోంది.

## రుచి, తాజాదనం, నాణ్యతకు ప్రాధాన్యం

భారత్‌లో అందించే ఆహారంలో రుచి, తాజాదనం, నాణ్యతతో పాటు ప్రోటీన్ ఆధారిత ఆహార ఎంపికలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు సంస్థ తెలిపింది. ముఖ్యంగా యువతను ఆకట్టుకునేలా సంగీతం, ఫ్యాషన్, క్రీడలు, ఫిట్‌నెస్, వినోదం, ఆధునిక యువ సంస్కృతితో బ్రాండ్‌ను అనుసంధానం చేయనున్నట్లు పేర్కొంది. భారత్‌లో జర్మన్ డోనర్ కబాబ్ కార్యకలాపాలను జీబీసీ ఇండియా నిర్వహిస్తోంది. ఆహార తయారీ, ఉత్పత్తి అభివృద్ధి, సరఫరా వ్యవస్థ, ఫ్రాంచైజీ అభివృద్ధి రంగాల్లో జీబీసీ ఇండియాకు అనుభవం ఉంది. జీబీసీ ఇండియా, జర్మన్ డోనర్ కబాబ్ భాగస్వామ్యం గత దశాబ్దానికి పైగా కొనసాగుతోందని, ఉత్పత్తి నాణ్యత, సేవలు, నిర్వహణ ప్రమాణాలకు ఇరు సంస్థలు ప్రాధాన్యం ఇస్తున్నాయని సంస్థ వెల్లడించింది.

## యువతను ఆకట్టుకునేలా ప్రత్యేక భాగస్వామ్యాలు

భారత్‌లో బ్రాండ్‌ను యువతకు మరింత చేరువ చేసేందుకు ప్రముఖ సంగీత కళాకారుడు, నటుడు, దర్శకుడు పర్మిష్ వర్మను సాంస్కృతిక భాగస్వామిగా జర్మన్ డోనర్ కబాబ్ నియమించుకుంది. సంగీతం, వినోదం, ఫ్యాషన్, ఫిట్‌నెస్, క్రీడలు, ఆధునిక జీవనశైలితో బ్రాండ్‌ను అనుసంధానం చేస్తూ యువ వినియోగదారులతో బలమైన అనుబంధాన్ని ఏర్పరచుకోవడం ఈ భాగస్వామ్యం లక్ష్యమని సంస్థ తెలిపింది. హైదరాబాద్ నుంచి ప్రారంభమైన జర్మన్ డోనర్ కబాబ్ భారత ప్రయాణాన్ని రానున్న సంవత్సరాల్లో దేశవ్యాప్తంగా విస్తరించేందుకు సంస్థ సిద్ధమవుతోంది. దీర్ఘకాలంలో భారత్‌లో 450కి పైగా ఔట్‌లెట్లను ఏర్పాటు చేయడం తమ ప్రధాన లక్ష్యమని సంస్థ వెల్లడించింది.

## పొంగిపొర్లే మురుగునీటికి కారణం ఇదే?

# కేపీహెచ్‌బీలో అవగాహనతో శుభ్రత డ్రైవ్

**కూకట్‌పల్లి ప్రతినిధి, ఆగస్టు 18 (వన్‌నేషన్):** కేపీహెచ్‌బీ కాలనీ 7వ ఫేజ్‌లో మురుగునీటి పైపుల్లో పదేపదే అడ్డంకులు ఏర్పడుతున్న నేపథ్యంలో హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బి అధికారులు శుభ్రత డ్రైవ్ నిర్వహించారు. స్థానికుల ఫిర్యాదుల మేరకు చేపట్టిన ఈ చర్యలో, మురుగునీటి పైపుల్లో చెత్త పేరుకుపోవడంతో డ్రైనేజీ సమస్యలు ఎదురవుతున్నట్లు గుర్తించారు.



'సీవరేజ్ కాప్స్' బృందం ఆధ్వర్యంలో, సీవరేజ్ సూపర్‌వైజర్ పర్యవేక్షణలో ఈ శుభ్రత పనులు జరిగాయి. కేపీహెచ్‌బీ కాలనీ, వాసంత్ నగర్ వార్డుల మేనేజర్‌గా ఉన్న మమత, మార్గదర్శకత్వం అందించారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించడంలో 7వ ఫేజ్ రెసిడెంట్స్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు కూడా సహకరించారు. పరిశీలనలో డైపర్లు, శానిటరీ ప్యాడ్లు, పాలిథిన్ కవర్లు పైపుల్లో బ్లాక్ అవుతూ మురుగునీటి ప్రవాహానికి ఆటంకం కలిగిస్తున్న ట్లు అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో హెచ్ఎం డబ్ల్యూఎస్ఎస్‌బి కూకట్‌పల్లి జోన్ జనరల్ మేనేజర్ హరిశంకర్, కూకట్‌పల్లి సర్కిల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ త్రినాధరావు నివాసితులకు సూచనలు చేశారు. టాయి లెట్‌లోకి లేదా మురుగునీటి లైన్‌లోకి ఘన వ్యర్థాలను వేయకూడదని వారు స్పష్టం చేశారు. అలా చేస్తే మురు గునీటి పొంగిపొర్లడం, దుర్వాసన, ఆరోగ్య సమస్యలు, నిర్వహణ ఖర్చులు పెరగడం వంటి ఇబ్బందులు వస్తాయని హెచ్చరించారు. డైపర్లు, శానిటరీ ఉత్పత్తులు, ప్లాస్టిక్ వస్తువులు, వైప్స్ వంటి వ్యర్థాలను సరైన చెత్త సేకరణ విధానం ద్వారానే పారవేయాలని హెచ్ఎండబ్ల్యూ ఎస్ఎస్‌బి కోరింది. మురుగునీటి లైన్లను శుభ్రంగా ఉం చేందుకు ప్రజల సహకారం అత్యవసరమని అధికారులు తెలిపారు.

## అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీక సర్వాయి పాపన్న: డా. సత్యం శ్రీరంగం

**కూకట్‌పల్లి ప్రతినిధి, ఆగస్టు 18 (వన్‌నేషన్):** " ప్రజల శ్రమతో నిర్మితమైన రాజ్యంలో ప్రజలకే అధికారం ఉండాలనే పాపన్న సందేశం నేటికీ సజీవంగానే ఉంది.



గోల్కొండ కోటపై జెండా ఎగురవేసిన తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని గౌడ సంఘం, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు రాజేష్ గౌడ్, గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి రాచమల్ల శేఖర్ గౌడ్ ల ఆహ్వానాల మేరకు కెపిహెచ్బి టెంపుల్ బస్టాండ్ మరియు మూసాపేట్ లో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఆయన జయంతి సందర్భంగా వారి పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగుదాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులు గోపిశెట్టి రాఘవేందర్, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షుడు దెంది అరవింద్ రెడ్డి, శేరి సతీష్ రెడ్డి, కొప్పిశెట్టి దినేష్, ఏఎంసీ డైరెక్టర్లు ఫణి కుమార్, సుధాకర్ రెడ్డి, భిక్షపతి గౌడ్, డివిజన్ మాజీ అధ్యక్షులు సతీష్ గౌడ్, కేబుల్ శ్రీను, రంగ మోహన్, నితీష్ గౌడ్, మణి గౌడ్, స్వరూప గౌడ్, పొన్నం రజిత గౌడ్, బచ్చు మల్లి, ప్రభాకర్, కిరణ్, పాండు ముదిరాజ్, శ్రీధర చారి, కళ్యాణ్ బాబు, దుర్గ ప్రసాద్, పలాస కిషోర్ గౌడ్, సత్యం గౌడ్, వినోద్ గౌడ్, రవీందర్ గౌడ్, విజయ్ కుమార్ గౌడ్, వెంకట్ గౌడ్, సాగర్ గౌడ్, వెంకటేష్ గౌడ్, మోహన్ గౌడ్, గౌడ సంఘ సభ్యులు, నాయకులు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మునిపంపుల దళిత కాలనీలో రాచకాల్వ సమస్యను పరిష్కరించాలి

**- ఇండ్ల మధ్య నుంచి మురికి నీరు ప్రవహిస్తుండటంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు విషసర్పాల సంచారం - ఇరిగేషన్ అధికారులు చొరవ చూపాలి - సిపిఎం మండల కార్యదర్శి, గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం**

**రామన్నపేట, ఆగస్టు 18 (వన్ నేషన్):** మునిపంపుల గ్రామంలోని దళిత కాలనీలో ఇండ్ల మధ్య నుంచి ప్రవహిస్తున్న రాచకాల్వ కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో కాలనీని పరిశీలించడం జరిగింది.కాల్వలో మురికి నీరు నిలిచి దుర్గంధం వెదజల్లడంతో పాటు, విషసర్పాలు, ఇతర విషపురుగులు ఇండ్లలోకి వస్తున్నాయని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. మురికి నీటి కారణంగా



కాలనీ ప్రజలు అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉందని వారు తెలిపారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి, గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం మాట్లాడుతూ కాలనీ ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో పెట్టుకుని ఇరిగేషన్ అధికారులు రాచకాల్వ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం.ఉందన్నారు.కాల్వకు ఇరువైపులా రక్షణ గోడలు నిర్మించాలని, మురికి నీరు సక్రమంగా ప్రవహించేలా స్లాబ్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కోరారు.కాల్వ సమస్యను వెంటనే పరిష్కరించి దుర్గంధం, దోమలు, విషసర్పాల బెడద నుంచి కాలనీ ప్రజలను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటి సభ్యులు తొలుపునూరి శ్రీనివాస్, శాఖ కార్యదర్శి తాళ్లపల్లి జితేందర్,వార్డు సభ్యులు గంటెపాక శ్రీను, బూడిదనర్సింహా,నాయకులు తొలుపునూరి,చంద్రశేఖర్,బూడిద బిక్షం, ఉంద్రాతి, నర్సింహా,ఎండీ.మైనొద్దీన్,జోగుల శ్రీనివాస్, గునుగుంట్ల సత్యనారాయణ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## చారిత్రక రాచకొండ గుళ్ళ కు వెళ్లే రహదారులకు నిధులు మంజూరు చేయాలి



**హైదరాబాద్, ఆగస్టు 18 (వన్‌నేషన్):** రాజ్య సభ సభ్యులైనా అభిషేక్ సింఘ్వీ, వేం, నరేందరరెడ్డి వద్దీ రాజు రవిచంద్ర లకు రాచప్ప సమితి వినతి.చారిత్రక రాచకొండ లోని, శ్రీ లక్ష్మి నరసింహ స్వామి, శ్రీ వీరభద్ర స్వామి, శ్రీ రామాలయం నకు వెళ్ళే రోడ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని రాచప్ప సమితి ప్రధాన సలహా దారులు డాక్టర్ అంజి రెడ్డి కదారు విడుదల చేసిన లేఖ లో పేర్కొన్నారు, రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చే భక్తులకు ,పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందు లేకుండా ఉంటుందని, అలాగే వాహనాలు రావడానికి మార్గం సుగమం అవుతుందని వారికి పంపిన లేఖ లో డాక్టర్ అంజి రెడ్డి వివరించారు.

## సర్వాయి పాపన్న సేవలు చిరస్మరణీయం: బండి రమేష్

**కూకట్‌పల్లి ప్రతినిధి, ఆగస్టు 18 (వన్‌నేషన్):** బహుజనుల బాగుకోసం కత్తిపట్టిన పోరాడిన వీరుడు సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు జనతానగర్ ,మూసాపేటలో శేఖర్ గౌడ్, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఈ వేడుకల్లో టీపీసీసీ ఉపాధ్యక్షులు,కూకట్పల్లి పార్టీ ఇంచార్జ్, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ పాల్గొని పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ బహుజన రాజ్య స్థాపనకు సర్వాయిపాపన్న పోరాటం చేసి చరిత్రలో చిరస్మరణీయుడు అయ్యారని .. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బహుజనులకు సముచిత స్థానం కల్పించి గౌరవించుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, సీనియర్ నాయకులు కార్క్ పెంటయ్య, డివిజన్ ప్రెసిడెంట్ తూము సంతోష్ , డివిజన్ ప్రెసిడెంట్ కలికోట శంకర్, సీనియర్ నాయకులు సునీల్, నాగరాజు, యూత్ కాంగ్రెస్ సలీం, సీనియర్ నాయకులు చున్నుపాషా, కేబుల్ శ్రీను, మధు, సప్పిడి భాస్కర్, సచిన్, లక్ష్మీనారాయణ,తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రారంభమైన భరణి ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్

**మహేశ్వరం, ఆగస్టు 18(వన్ నేషన్):** హైదరాబాద్‌లోని ఆర్‌సీఐ రోడ్, బాలాపూర్ నుండి జిల్లెలగూడ వెళ్ళు ప్రాంతంలో భరణి ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ సందడి నెలకొంది. ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ సమీపంలో ఏర్పాటు చేసిన ఈ ఎగ్జిబిషన్‌కు సందర్శకుల నుంచి మంచి స్పందన లభిస్తోందని నిర్వాహకులు తెలిపారు. భరణి ట్రేడ్ ఫెయిర్‌లో వివిధ రకాల వస్తువులు, గృహోపకరణాలు, ఫ్యాషన్ దుస్తులు, మహిళల కోసం ప్రత్యేక ఉత్పత్తులు, పిల్లల వస్తువులు, అలంకరణ సామాగ్రి తదితర అనేక రకాల ఉత్పత్తులను ఒకే చోట అందుబాటులో ఉంచారు. స్థానిక ప్రజలకు షాపింగ్‌తో పాటు కుటుంబ సభ్యులతో కలిసి ఎగ్జిబిషన్‌ను సందర్శించే అవకాశం కల్పించారు. వివిధ స్టాల్స్‌లో ఆకర్షణీయమైన ఉత్పత్తులు, ప్రత్యేక ఆఫర్లు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. ఆర్‌సీఐ రోడ్, బాలాపూర్, జిల్లెలగూడ పరిసర ప్రాంతాల ప్రజలు ఈ ట్రేడ్ ఫెయిర్‌ను సందర్శించి తమకు కావాల్సిన వస్తువులను కొనుగోలు చేయవచ్చు. షాపింగ్ ప్రియులకు, కుటుంబసభ్యులతో సరదాగా గడపాలనుకునే వారికి భరణి ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ మంచి అవకాశం. మరిన్ని వివరాల కోసం ఎగ్జిబిషన్ నిర్వాహకులను సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.



## భవిష్యత్ తరాల కోసం ప్లాస్టిక్ నిషేధం మన బాధ్యత-మున్సిపల్ కమిషనర్

**ఎమ్మిగనూరు, ఆగస్టు 18(వన్ నేషన్):** భవిష్యత్ తరాల కోసం ప్లాస్టిక్ నిషేధం మన అందరి బాధ్యత అని మున్సిపల్ కమిషనర్ ఎన్ గంగిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులుఆధ్వర్యంలో పట్టణంలో పలుచోట్ల సింగిల్ యూస్ ప్లాస్టిక్స్ పైన తనిఖీ నిర్వహించడం జరిగింది తనిఖీలో భాగంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగించిన వారికి జరిమానాలు విధించడం జరిగింది అదేవిధంగా పట్టణ ప్రజానీకానికి కూడా పలు సూచనలు చేయడం జరిగింది. ప్లాస్టిక్ అనేది నేడు మన జీవితంలో ఒక భాగమైపోయింది. క్యారీ బ్యాగ్ నుండి నీళ్ల బాటిల్ వరకు ప్రతిదీ ప్లాస్టిక్. కానీ ఈ సౌలభ్యం వెనుక మన పర్యావరణం నాశనమవుతోంది. అలాగే సింగిల్ యూస్ ప్లాస్టిక్ వల్ల నేల సారవంతాన్ని కోల్పోవడం నీరు కలుషితం అవడం జంతువులకు సింగిల్ యూస్ ప్లాస్టిక్ వల్ల జీర్ణ వ్యవస్థకు సంబంధించిన సమస్యలు రావడం మానవులలో క్యాన్సర్ గురైన వారి సంఖ్య పెరుగుతూ ఉండడం ఇవన్నీ కూడ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడడం వల్ల వచ్చే నష్టం కావున వాటికి ప్రత్యామ్నాయమైనటువంటి వస్తువుల పైన ప్రజలు దృష్టి సారించాలని, భవిష్యత్ తరాల జీవన ప్రమాణాలు పెంచుకునే విధంగా ఆహారపు అలవాట్లు ఉండాలి, సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కలిగి ఉండాలని వారు తెలియజేయడం జరిగింది. ఎమ్మిగనూరు పట్టణంలో నిషేధిత ప్లాస్టిక్ వినియోగించిన, విక్రయించిన, జరిమానాలు విధించబడును. ప్లాస్టిక్ సంచులు బదులుగా గుడ్డ సంచులు , జనపనార సంచులు , గాజు బాటిళ్లు , అరటి ఆకు, కాగితపు ప్లేట్లు, వెదురు ,చెక్క స్ట్రాలు, చెంచాలు,కుండలు, స్టీల్ గ్లాసులు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ కార్యదర్శులు పాల్గొనడం జరిగింది.



# ఎమ్మిగనూరు ఏపీఎస్ఆర్టీసీ డిపోలో స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు



**ఎమ్మిగనూరు, ఆగష్టు 18(వన్ నేషన్):** స్థానిక ఎమ్మిగనూరు ఏపీఎస్ఆర్టీసీ డిపోలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు జరిపారు. ఈ కార్యక్రమానికి డిపో మేనేజర్ మదిలేటి నాయుడు అధ్యక్షత వహించారు. 80 సంవత్సరాలు ఆర్టీసీలో స్వతంత్ర దినోత్సవం జరుపుకున్న ప్రతిసారి ప్రతిభావంతులైన డ్రైవర్ కండక్టర్ మెకానిక్లకు ప్రశంసా పత్రాలను అందజేస్తారు. ఇందులో ఎమ్మిగనూరు డిపో నుండి ప్రశంసా పత్రాలను అందుకున్న వారిలో ఏపీఎస్ఆర్టీసీ ఈడీ కడప గారి ద్వారా 1) ముస్తాక్ అహ్మద్ అత్యధిక కలెక్షన్ తెచ్చినటువంటి కండక్టర్గా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. 2) పీబీ నవాజ్ అత్యధిక కలెక్షన్ తెచ్చిన టిమ్ము డ్రైవర్ గా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. స్థానిక డిపో మేనేజర్ గారి ద్వారా 1) సి నరసన్న డ్రైవర్, 2) ఎన్ వెంకటేశ్వర్లు కండక్టర్,3) ఎస్ సందీప్ కుమార్ జూనియర్ అసిస్టెంట్, 4) కే ఏ రఫీ మెకానిక్ విభాగాలలో ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని డిపో మేనేజర్ తో పాటు యూనియన్ నాయకులు వక్తలు మాట్లాడారు.

# నెలపోగులలోని 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**పశ్చిమ గోదావరి, ఆగష్టు 18(వన్ నేషన్):** పశ్చిమ గోదావరి జిల్లా, నెలపోగులలోని ప్రగతి భారత్ -- హెల్త్ & నాలెడ్జ్ సెంటర్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా, ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో కేంద్రాన్ని గ్రామంలో నిర్మించి, ముఖ్యమంత్రి స్మార్ట్ విలేజ్ కార్యక్రమంలో భాగంగా దత్తత తీసుకున్న భారత రైల్వే శాఖ మాజీ జనరల్ మేనేజర్, IRTS అధికారి శ్రీ కె.వి. రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీ కె.వి. రావు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరంలో ప్రాణత్యాగం చేసిన రాణి ఝాన్సీ లక్ష్మీబాయి, భగత్ సింగ్, సర్దార్ వల్లభభాయ్ పటేల్, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, మహాత్మా గాంధీ వంటి మహనీయులను స్మరించుకున్నారు. అలాగే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకురాలైన సావిత్రీబాయి పూలేను, ప్రజాస్వామ్య పద్ధతిలో దేశ అభివృద్ధికి బలమైన రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి భారత్ ట్రస్ట్ అధ్యక్షురాలు శ్రీమతి కాయల సునీత, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీమతి హిమబిందు, ప్రత్యేక అధికారి శ్రీమతి వరలక్ష్మి, మాజీ పూజ శ్రీ పిల్లి వీరేష్, పోస్టుమ్యాన్ శ్రీ ఉమామహేశ్వరరావు, సత్యనారాయణ (YS), శ్రీను, గ్రామ పెద్దలు, DWACRA మహిళలు, హెల్త్ & నాలెడ్జ్ సెంటర్‌లో సేవలందిస్తున్న వైద్య సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది, గ్రామ ప్రజలు, ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఆరోగ్య సిబ్బంది మరియు పారిశుద్ధ్య కార్మికులను అభినందించి, ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో భాగంగా శ్రీ కె.వి. రావు మరియు శ్రీమతి కాయల సునీత ఆధ్వర్యంలో హెల్త్ & నాలెడ్జ్ సెంటర్ ప్రాంగణంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు సందేశాన్ని అందించారు. దేశభక్తి, సామాజిక బాధ్యత, విద్య, ఆరోగ్యం మరియు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది.

# ఘనంగా మొరిశెట్టి సంతోష్ కుమార్ జన్మదిన వేడుకలు



**మన్సూరాబాద్; ఆగస్ట్ 18 (వన్ నేషన్):** మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని తన నివాసంలో జన్మదిన వేడుకలు సోమవారం నాడు ఎంతో అంగరంగ వైభవంగా జరిగాయి.జన్మదిన వేడుక సందర్భంగా నివాసం వద్ద పండుగ వాతావరణం నెలకొంది. బిజెపి నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో వచ్చి మొరిశెట్టి సంతోష్ కుమార్ కు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని రానున్న రోజుల్లో రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. అనంతరం మొరిశెట్టి సంతోష్ కుమార్ మాట్లాడుతూ, తన జన్మదినాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేసిన వారికి ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, అభిమానులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి జిజ్ఞాస ప్రాజెక్ట్‌లో ఫలక్‌నుమా విద్యార్థుల ప్రతిభ

**హైదరాబాద్, ఆగస్టు 18 (వన్‌నేషన్):** రాష్ట్ర స్థాయి జిజ్ఞాస ప్రాజెక్ట్ ప్రదర్శన కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఫలక్‌నుమా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రాజెక్ట్‌ను సమర్థవంతంగా ప్రదర్శించారు. విద్యార్థులు తమ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అంశాలను వినూత్న ఆలోచనలు, సమాచారంతో చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ సూపర్‌వైజర్ డా. బాబూరావు మార్గదర్శకత్వంలో విద్యార్థులు ప్రాజెక్ట్ ప్రదర్శన నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. ప్రవీణ్ కుమార్ విద్యార్థులను అభినందిస్తూ, ఇలాంటి విద్యా మరియు పరిశోధనా కార్యక్రమాల్లో మరింత చురుకుగా పాల్గొనాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో సునీత మేడం, లోకేష్, జ్యోతి, నవీన్, వినయ్, నయీమ్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల ప్రదర్శనను అభినందిస్తూ, వారి భవిష్యత్ విజయాలకు శుభాకాంక్షలు తెలిపారు. జిజ్ఞాస వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథం, సృజనాత్మక ఆలోచన, ఆత్మవిశ్వాసం మరియు ప్రదర్శనా నైపుణ్యాలను పెంపొందించడంలో ఎంతో ఉపయోగపడతాయని కళాశాల ప్రిన్సిపాల్ పేర్కొన్నారు




# అల్లాపూర్ డివిజన్లో పెండింగ్ అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్‌పల్లి ప్రతినిధి, ఆగస్టు 18 (వన్‌నేషన్):** మంగళవారం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అల్లాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సబియా గౌసుద్దీన్ , సఫ్దర్ నగర్ ఈ బ్లాక్ లో పర్యటించారు ..ప్రధానంగా ఈ ప్రాంతంలో రోడ్లు,మంచి నీటి సమస్యకు సంబంధించి అధికారులు ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సత్వరమే చర్యలు తీసుకునే విధంగా ప్రణాళికలు రచించాలని దానికి సంబంధించి నిధులకు ఇబ్బందులేకుండా చూస్తానని హామీ ఇచ్చారు.. అలాగే కాముని చెరువు అభివృద్ధి పనులు పరిశీలించి హెచ్ఎండిఏ అధికారులకు పలు సూచనలు చేశారు.. సున్నం చెరువు నుంచి మైసమ్మ చెరువు వరకు నాలా రిటర్నింగ్ వాల్ పనులు చేపట్టాలని సూచించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు అందించడంలో ఎటువంటి రాజీ లేకుండా గత పది ఏళ్ళ కాలంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్, అనాటి మంత్రి కేటీఆర్ సహకారంతో అల్లాపూర్ డివిజన్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ వచ్చామని.. ఇంకా పెండింగ్లో ఉన్న పనులకు నిధులు మంజూరైన కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అవి పెండింగ్లో పడటంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని.. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలను అందించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహ్మద్ గౌసిద్దీన్, డివిజన్ అధ్యక్షులు లింగాల ఇలయ్య, వీరారెడ్డి అధికారులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. మంగళవారం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అల్లాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సబియా గౌసుద్దీన్ , సఫ్దర్ నగర్ ఈ బ్లాక్ లో పర్యటించారు ..ప్రధానంగా ఈ ప్రాంతంలో రోడ్లు,మంచి నీటి సమస్యకు సంబంధించి అధికారులు ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సత్వరమే చర్యలు తీసుకునే విధంగా ప్రణాళికలు రచించాలని దానికి సంబంధించి నిధులకు ఇబ్బంది లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు.. అలాగే కాముని చెరువు అభివృద్ధి పనులు పరిశీలించి హెచ్ఎండిఏ అధికారులకు పలు సూచనలు చేశారు.. సున్నం చెరువు నుంచి మైసమ్మ చెరువు వరకు నాలా రిటర్నింగ్ వాల్ పనులు చేపట్టాలని సూచించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు అందించడంలో ఎటువంటి రాజీ లేకుండా గత పది ఏళ్ళ కాలంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్, అనాటి మంత్రి కేటీఆర్ సహకారంతో అల్లాపూర్ డివిజన్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ వచ్చామని.. ఇంకా పెండింగ్లో ఉన్న పనులకు నిధులు మంజూరైన కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అవి పెండింగ్లో పడటంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని.. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలను అందించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహ్మద్ గౌసిద్దీన్, డివిజన్ అధ్యక్షులు లింగాల ఇలయ్య, వీరారెడ్డి అధికారులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

# మున్సిపల్ ఎన్నికల్లో ఎస్సీ,ఎస్టీలకు రూల్ ఆఫ్ రిజర్వేషన్ ను అమలు చేయాలి

**-ఎస్సీలకు 7, ఎస్టీలకు 3 కౌన్సిలర్ సీట్లు కేటాయించాలి**



**ఎమ్మిగనూరు ఆగస్టు 18 (వన్‌నేషన్):** 2026 అక్టోబర్ నెలలో జరుగు మున్సిపల్ ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీలకు రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించి ఎమ్మిగనూరు మున్సిపాలిటీ యందు వార్డులను రిజర్వుడు స్థానాలుగా చట్టబద్ధంగా కేటాయించాలని డా.బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటి చైర్మన్ కదిరికోట ఆదెన్న డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు కమిషనర్ గంగిరెడ్డిని దళిత సంఘాల ప్రతినిధు లతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మిగనూరు మున్సిపాలిటీ యందు ప్రస్తుతం 33 సీట్లు ఉన్నాయని అయితే పెరిగిన జనాభాకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం వార్డుల పునర్విభజన చేపట్టిందన్నారు. వార్డుల పునర్విభజనలో ఎమ్మిగనూరు మున్సిపాలిటీ యందు 44 సీట్లకు పెరగడంతో ఎస్సీ ఎస్టీలకు రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం ఎస్సీలకు 15 శాతం రిజర్వేషన్ అమలు చేస్తే 7 కౌన్సిల్ స్థానాలు, ఎస్టీలకు 7 శాతం రిజర్వేషన్ అమలు చేస్తే 3 కౌన్సిల్ స్థానాలు వస్తాయన్నారు. 1987 లో ఎమ్మిగనూరు మున్సిపాలిటీ యందు 28 కౌన్సిల్ స్థానాలు ఉన్నప్పుడే నాడు ఎస్సీలకు 5 స్థానాలు ఉండేవని, తదనంతరం జరిగిన ఎన్నికల్లో 3 సీట్లకు పరిమితం చేశారని ఆవేదన చెందారు.ఎస్సీ,ఎస్టీలకు వారి రిజర్వేషన్ నిష్పత్తి మేరకు రిజర్వుడు స్థానాలు చట్టబద్ధంగా కేటాయించేలా రాజశ్రీ జిల్లా కలెక్టర్ కర్నూలు వారికి , సంబంధిత మున్సిపల్ ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాలని కమిషనర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో ఏరుకల హక్కుల పోరాట సమితి నాయకులు ఎరుకల వెంకటేష్, ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జి గంజహళ్లి మహదేవ్ మాదిగ, మాల మహానాడు పట్టణ అధ్యక్షులు మాల సత్యనారాయణ (సత్య), కెవిపిఎస్ నాయకులు సుమాల అంతోని తదితరులు పాల్గొన్నారు.

# జయహో బీసీ!

(1వ పేజీ తరువాయి)

నిలిచిపోతుందన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లను వర్తింపజేస్తూ ఎన్టీఆర్ నాడు తీసుకున్న నిర్ణయం మొదలుకొని ఇప్పటి వరకు జరిగిన పరిణామాలను సభలో ఆయన వివరించారు. 1995లో ఉమ్మడి రాష్ట్రానికి తొలిసారి సీఎంగా ఉన్నప్పుడు తాను చేసిన పంచాయతీరాజ్ చట్టం ప్రకారం 34 శాతం రిజర్వేషన్ల పెంపును అమలు చేశామని తెలిపారు. 1995, 2001, 2006, 2013 సంవత్సరాల్లో 34 శాతం రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలు నిర్వహించామని గుర్తుచేశారు. గత వైసీపీ ప్రభుత్వం వాటిని కాపాడకపోగా.. కోటాను 24 శాతానికి కుదించి.. 16,800 మంది బీసీల రాజకీయ అవకాశాలను కాలరాసిందని విమర్శించారు. యాభైకి పైగా బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసి.. కనీసం కుర్చీలు కూడా వేయకుండా అవమానించిందని ధ్వజమెత్తారు.

Printed, Published and Owned by **K.YOUVARAJ** Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: **K.YOUVARAJ**, RNI No. APTEL/2010/33523, **E-mail: onenation014@gmail.com.**

వన్ నేషన్
తెలుగు దినపత్రిక
బుధవారం II 19 II ఆగస్టు II 2026

# తెలంగాణ లైసెన్స్‌డ్ సర్వేయర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**సర్వే భవన్ వద్ద శాంతియుత ధర్నాలో అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం -- అరెస్టు చేసిన సర్వేయర్లను బేషరతుగా విడుదల చేయాలి**



హైదరాబాద్, ఆగస్టు 18 (వన్‌నేషన్): తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు భూ సంబంధిత సేవలు అందిస్తూ, రెవెన్యూ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న లైసెన్స్‌డ్ సర్వేయర్ల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ రెవెన్యూ లైసెన్స్‌డ్ సర్వేయర్ల సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. లైసెన్స్‌డ్ సర్వేయర్లు భూముల కొలతలు, హద్దుల నిర్ధారణ, సర్వేలు తదితర భూ సంబంధిత సేవలను అందిస్తూ ప్రభుత్వానికి--ప్రజలకు మధ్య కీలకమైన వారధిగా పనిచేస్తున్నారు. ఇంతటి బాధ్యతాయుతమైన సేవలు అందిస్తున్నప్పటికీ, వారి సమస్యలు దీర్ఘకాలంగా పరిష్కారం కాకపోవడం తీవ్రంగా బాధాకరమని సంఘం నాయకులు పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లాలో రద్దు చేసిన లైసెన్స్‌లను వెంటనే పునరుద్ధరించాలి. పెద్దపల్లి జిల్లాలో రద్దు చేసిన లైసెన్స్‌డ్ సర్వేయర్ల లైసెన్స్‌లను వెంటనే పునరుద్ధరించాలని తెలంగాణ రెవెన్యూ లైసెన్స్‌డ్ సర్వేయర్ల సంఘం డిమాండ్ చేసింది. లైసెన్స్‌లు రద్దు కావడంతో సంబంధిత సర్వేయర్లు ఉపాధి కోల్పోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి కుటుంబాల జీవనంపై కూడా ప్రతికూల ప్రభావం పడుతోందని తెలిపారు. కాబట్టి ప్రభుత్వం ఈ అంశాన్ని మానవతా దృక్పథంతో పరిశీలించి, రద్దు చేసిన లైసెన్స్‌లను వెంటనే పునరుద్ధరించి తిరిగి ఉపాధి కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

సర్వేయర్ల జీవితాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలి. లైసెన్స్‌డ్ సర్వేయర్ల సమస్యలు కేవలం ఉపాధికి సంబంధించినవి మాత్రమే కాకుండా, వారి కుటుంబాల జీవన భద్రతకు సంబంధించిన అత్యంత కీలకమైన అంశాలు అని సంఘం నాయకులు పేర్కొన్నారు. గతంలో పనిలేక, తీవ్ర ఆర్థిక ఇబ్బందులు మరియు మనోవేదనకు గురైన నాగర్‌కర్నూల్ జిల్లా లైసెన్స్‌డ్ సర్వేయర్ బంగారయ్య గారు గుండెపోటుతో మృతి చెందిన ఘటన సర్వేయర్ల పరిస్థితికి అద్దం పడుతోందని తెలిపారు. ఇలాంటి విషాదకర ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం సర్వేయర్లకు నిరంతర ఉపాధి, గౌరవ వేతనం, ఉద్యోగ భద్రత, కుటుంబ ఆరోగ్య భద్రత కల్పించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో సర్వేయర్ కోలా విఠల్‌కు పాముకాటు. వారం రోజుల క్రితం కామారెడ్డి జిల్లాకు చెందిన లైసెన్స్‌డ్ సర్వేయర్ కోలా విఠల్ గారు సర్వే పనుల్లో ఉండగా పాముకాటుకు గురయ్యారు. ప్రస్తుతం ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, ఆయనకు ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు అవసరమైన వైద్య, ఆర్థిక సహాయం తక్షణమే అందించాలని సంఘం కోరింది.

సర్వేయర్లు ప్రజల భూముల సర్వే కోసం పొలాలు, నిర్మానుష్య ప్రాంతాలు, వివిధ ప్రమాదకర ప్రదేశాల్లో విధులు నిర్వహించాల్సి వస్తుందని, ఈ క్రమంలో పాముకాట్లు, ప్రమాదాలు తదితర అనేక ముప్పులను ఎదుర్కొంటున్నారని తెలిపారు.

అందువల్ల విధి నిర్వహణలో సర్వేయర్ల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

# ప్రజలు ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదు

## జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

**22-ఏ జాబితాలో పొరపాటుగా నమోదైన పట్టా భూములను పరిశీలిస్తాం**



రంగారెడ్డి జిల్లా, ఆగస్టు 18 (వన్‌నేషన్): జాబితాకు సంబంధించిన అంశాలపై ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వ భూములు, ప్రభుత్వ ఆస్తులు మరియు చట్టపరంగా నిషేధిత జాబితాలో చేర్చాల్సిన భూములను మాత్రమే నిబంధనల ప్రకారం 22-ఏ జాబితాలో ఉంచేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు. మంగళవారం శంషాబాద్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భూ రికార్డుల నిర్వహణ, 22-ఏ జాబితాకు సంబంధించిన అంశాలు, ప్రజల నుంచి అందుతున్న దరఖాస్తులు, భూ రికార్డుల సవరణ ప్రక్రియ తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ 22-ఏ జాబితాలో నమోదైన భూములకు సంబంధించి కొన్ని సందర్భాల్లో పాత సర్వే నంబర్లు, కొత్త సర్వే నంబర్లకు జరిగిన మార్పులు, సరిహద్దులు, భూముల విభజన తదితర వివరాలను సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉంటుందని తెలిపారు. పాత సర్వే నంబర్ల ఆధారంగా ఉన్న భూములు, అనంతరం వచ్చిన సర్వే నంబర్లలో మిగిలిపోయిన భూములు, సరిహద్దుల ఆధారంగా స్పష్టత అవసరమైన అంశాలను అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగా పరిశీలిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే హైకోర్టు, సుప్రీంకోర్టు తదితర న్యాయస్థానాల తీర్పుల ఆధారంగా సంబంధిత భూములకు వర్తించే అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. భూ రికార్డులకు సంబంధించి పహాణీలు, రిజిస్ట్రేషన్ రికార్డులు, పాత సర్వే నంబర్లు, సర్వే రికార్డులు, ఇతర సంబంధిత ప్రభుత్వ రికార్డులను సమగ్రంగా పరిశీలించి వాస్తవ పరిస్థితిని నిర్ధారించాలని అధికారులను ఆదేశించారు. కేవలం ఒక రికార్డును ఆధారంగా చేసుకుని నిర్ణయం తీసుకోకుండా, సంబంధిత అన్ని రికార్డులను పరిశీలించిన అనంతరం నిబంధనల ప్రకారం తుది నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు. పట్టణ ప్రాంతాల్లో గతంలో Urban Land Ceiling (ULC)కు సంబంధించిన భూములు కూడా ఉన్నాయని, వాటికి సంబంధించిన రికార్డులను ప్రత్యేకంగా పరిశీలిస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వులు, ముఖ్యంగా జీవో 765 వంటి ఉత్తర్వుల ఆధారంగా గతంలో జరిగిన చర్యలు, డిప్రెషన్/విముక్తి తదితర అంశాలను పరిశీలించి, అర్హత ఉన్న భూముల విషయంలో నిబంధనల ప్రకారం తగిన నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. గతంలో భూ రికార్డులను సవరించుకోని వారు లేదా సంబంధిత ప్రక్రియను పూర్తి చేయని వారు నిబంధనల ప్రకారం సంబంధిత సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, రెవెన్యూ అధికారులను సంప్రదించి తమ భూ రికార్డులను పరిశీలించుకోవాలని సూచించారు. HMDA పరిధిలోని భూములకు సంబంధించి కూడా రికార్డులను పరిశీలిస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వానికి చెందిన భూములు, ప్రభుత్వ ఆస్తులు మరియు చట్టపరంగా 22-ఏ పరిధిలోకి వచ్చే భూములను మాత్రమే సంబంధిత నిబంధనల ప్రకారం గుర్తించి జాబితాలో ఉంచాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

# ఎల్బీనగర్లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు



హైదరాబాద్, ఆగస్టు 18 (వన్‌నేషన్): ఎల్బీనగర్ చౌరస్తాలో తెలంగాణ వీరుడు, బహుజనుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ, జయంతి వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం నిర్వహించారు. పలు ప్రాంతాల్లో పాపన్న గౌడ్ చిత్రపటాలకు,విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప వీరుడని కొనియాడారు. అన్యాయానికి, అణచివేతకు వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, బీసీ రాష్ట్ర నాయకులు జాజుల శ్రీనివాస్ గౌడ్,మాజీ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి,తెలంగాణ సర్వాయి పాపన్న గౌడ్ రాష్ట్ర అధ్యక్షులు అంబాల మల్లేష్ గౌడ్, లింగోజి గూడ కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ గౌడ్, బోర్ వెల్స్ వెంకటేష్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గం,స్థానిక వివిధ రాజకీయ పార్టీ నాయకులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూర్ అహ్మద్ అలీకి గతి శక్తి ఇంజినీర్ల సన్మానం



మల్కాజ్‌గిరి, ఆగస్టు 18 (వన్‌నేషన్): రైల్వేకు చెందిన సివిల్, ఎలక్ట్రికల్, సిగ్నల్ & టెలి కమ్యూనికేషన్ విభాగాల ఇంజినీర్లు, సూపర్‌వైజర్లు, ట్రైన్ ట్రావెలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, ZRUCC సభ్యుడు నూర్ అహ్మద్ అలీని మల్కాజ్‌గిరి రైల్వే స్టేషన్‌లో సన్మానించారు. రైలు ప్రయాణికుల సంక్షేమం, సౌకర్యాల కోసం ఆయన దీర్ఘకాలంగా చేసిన కృషిని గుర్తిస్తూ ఈ సన్మానం అందించారు. ప్రయాణికుల సౌకర్యాలు, రైల్వే సేవల మెరుగుదల కోసం 80 ఏళ్ల వయస్సులో కూడా నిరంతరం కృషి చేస్తూ, రైల్వే అధికారులతో నిరంతర సంబంధం కొనసాగిస్తూ ప్రయాణికుల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్తున్న నూర్ అహ్మద్ అలీని రైల్వే అధికారులు ప్రశంసించారు. ఈ సందర్భంగా నూర్ అహ్మద్ అలీ మాట్లాడుతూ మల్కాజ్‌గిరి రైల్వే స్టేషన్‌లో అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద జరుగుతున్న పనుల్లో సుమారు 95% పనులను సివిల్, ఎలక్ట్రికల్, సిగ్నల్ ు టెలి కమ్యూనికేషన్ ఇంజినీర్లు, సూపర్‌వైజర్లు, సిబ్బంది సమిష్టిగా పూర్తి చేసి, స్టేషన్‌ను ప్రారంభానికి సిద్ధం చేసినందుకు అభినందించారు. అన్ని విభాగాల సమన్వయ కృషి వల్ల ప్రధాన పనులు నిర్ణీత సమయంలో పూర్తయ్యాయని ఆయన పేర్కొంటూ, మిగిలిన పనులు కూడా త్వరలో పూర్తవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మల్కాజ్‌గిరి రైల్వే స్టేషన్‌లో వేలాది మంది ప్రయాణికుల సౌకర్యాల మెరుగుదలకు సహకరించిన ఇంజినీర్లు, సూపర్‌వైజర్లు, కార్మికుల బృందాన్ని నూర్ అహ్మద్ అలీ అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. బి. వెంకటేశ్వర రావు, నాగార్జున, రాజా రెడ్డి, ప్రసాద రావు, వీరభద్రయ్య తదితర రైల్వే ఇంజినీర్లు, సూపర్‌వైజర్లు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మట్టి వాసనలో మానవత్వం

**మంజుల పతిపాటి జీవన ప్రస్థానం**



1974 ఆగస్టు 8న జన్మించిన మంజుల పతిపాటి గారి బాల్యం పల్లె వాతావరణంలో ప్రకృతి ఒడిలో సాగింది. పచ్చని పొలాలు, మట్టి పరిమళం, రైతుల జీవన పోరాటం, గ్రామీణ ప్రజల ఆత్మీయత ఆమె బాల్యాన్ని తీర్చిదిద్దాయి. చిన్ననాటి నుంచే మానవత్వం, బాధ్యత, ప్రకృతి ప్రేమ వంటి విలువలు ఆమెలో బలంగా నాటుకున్నాయి. పల్లె జీవితం ఆమెకు కేవలం జ్ఞాపకం కాదు... జీవితాన్ని అర్థం చేసుకునే తొలి పాఠశాల. మంజుల పతిపాటి గారు ఇంటర్మీడియట్ వరకు విద్యాభ్యాసం పూర్తి చేశారు. చదువుపై ఉన్న ఆసక్తితో పాటు స్వయంకృషితో తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో మరియు తెలుగు మీడియంలో లోయర్, హయ్యర్ టైపింగ్ పరీక్షల్లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. అక్షరాలపై ఉన్న ఆసక్తి, క్రమశిక్షణ, పట్టుదల ఆమె వ్యక్తిత్వానికి బలమైన పునాదులుగా నిలిచాయి. పుస్తకాల నుంచి పొందిన విద్యతో పాటు, జీవితంలో ఎదురైన అనుభవాలను కూడా ఆమె ఒక పాఠంగా స్వీకరించారు. మనుషుల జీవితం, రైతుల కష్టం, ప్రకృతి, సమాజంలోని సమస్యలు ఆమెకు నిరంతర పాఠశాలగా మారాయి. వివాహం అనంతరం కుటుంబ బాధ్యతలు పెరిగినా, మంజుల గారు తన వ్యక్తిత్వాన్ని, తన ఆలోచనలను పక్కన పెట్టలేదు. కుటుంబాన్ని ప్రేమిస్తూ బాధ్యతలను నిర్వర్తించడంతో పాటు, సమాజం పట్ల తనకున్న బాధ్యతను కూడా కొనసాగించారు. కుటుంబం ఒక వైపు... సమాజం మరో వైపు... రెండింటినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగిన ఆమె ప్రయాణం మహిళా ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా నిలిచింది. ప్రజలతో మమేకమైన మంజుల గారి ప్రయాణం రాజకీయ రంగంలోకి కూడా దారితీసింది. తొలిసారిగా రాజకీయ రంగ ప్రవేశం చేస్తూ అప్పటి తెరాస పార్టీ ఎంపీటీసీ అభ్యర్థిగా మన్నే వారి తుర్కపల్లి మండల కేంద్రం నుంచి 2019 సంవత్సరంలో పోటీ చేసి కేవలం రెండు ఓట్లు తేడాతో ఓడిపోయినా కృంగి పోగుండా ప్రజా సేవలో ఉంటూ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఐదు సంవత్సరాలు పదవి కాలంలో ఉంటూ రైతులకు అండగా ఉంటూ ప్రజా సేవ చేసారు. రైతు కష్టం కనిపిస్తే కలం స్పందిస్తుంది. ప్రకృతి అందం కనిపిస్తే పదాలు పూస్తాయి. మహిళల బాధ కనిపిస్తే అక్షరాల్లో ఆవేదన పలుకుతుంది. సమాజంలోని సమస్యలు ఆమె మనసును తాకితే అవి సాహిత్య రూపంలో వెలువడతాయి. రైతు జీవితం, ప్రకృతి పరిరక్షణ, మహిళా సాధికారత, సామాజిక స్పృహ, మానవ సంబంధాలు వంటి అనేక అంశాలు ఆమె సాహిత్య స్పందనలో ప్రతిబింబిస్తాయి. ఆమె కలం కేవలం కవితలు రాయదు... మనిషి మనసును తాకే అనుభూతులను పలికిస్తుంది. పల్లె మట్టిలో పుట్టి... ప్రకృతి ఒడిలో పెరిగి... ఇంటర్మీడియట్ వరకు చదివి... తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో లోయర్, హయ్యర్ టైపింగ్‌లో ప్రథమ శ్రేణి సాధించి... కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూ... ప్రజల మధ్య నడుస్తూ... రైతు కష్టాన్ని అర్థం చేసుకుంటూ... ప్రకృతిని ప్రేమిస్తూ... సాహిత్యాన్ని తన భావాలకు వేదికగా చేసుకుంటూ... మంజుల పతిపాటి గారు తనకంటూ ఒక ప్రత్యేకమైన జీవన ప్రస్థానాన్ని నిర్మించుకున్నారు. జీవితంలో విద్య ఒక దశలో ఆగిపోయినా, నేర్చుకోవాలనే తపన మాత్రం ఆగలేదు. పదవులు మారినా సేవాభావం మారలేదు. కాలం మారినా మానవత్వం మారలేదు. అనుభవాలు పెరిగే కొద్దీ అక్షరాలకు మరింత లోతు వచ్చింది.